
బచ్చన్నపేట : కార్నర్ మీటింగ్‌కు హాజరైన ప్రజానీకం

పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక ఉండాలె

- బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలి
- కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, మే 10 : పార్లమెంటులో మన సమస్యలపై ప్రశ్నించే గొంతుక తెలంగాణ వాడిదై ఉండాలి.. అప్పుడే ఈ ప్రాంత సమస్యలపై, నిధుల కోసం కొట్లాడే హక్కు ఉంటుంది.. అందుకే భువనగిరి ఎంపీగా బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న క్యామ మల్లేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..' అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి మండలంలోని గోపాల్‌నగర్ నుంచి బచ్చన్నపేట ప్రధాన చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిగా కార్యకర్తలు తరలిరావడంతో గులాబీమయమైంది. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు గెలిపిస్తేనే ఢిల్లీలో తెలంగాణ వాణి విన్పించే అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ అయితే మన సమస్యలను అడిగే హక్కు ఉండబోదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనకు భారీ మెజార్టీ ఇచ్చినట్లుగానే పార్లమెంట్ ఎన్నికల్లో అంతకు రెట్టింపు ఇవ్వాలన్నారు. బచ్చన్నపేట అంటే ఉద్యమానికి పెట్టనికోట అన్నారు. ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణలో ఎక్కడ సమావేశం పెట్టినా బచ్చన్నపేటను గుర్తు చేస్తారని పల్లా అన్నారు. పదేళ్లు గోదావరి జలాలతో కళకళలాడిన గుడి చెరువు నేడు ఎండిపోయిందన్నారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా పంపులు ఆన్ చేసి రిజర్వాయర్లు, చెరువులు నింపడం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్క ఫ్రీ బస్సు తప్ప ఏదీ అమలు కాలేదన్నారు. 'ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం .. పేద మహిళలకు నెలకు రూ.2500 , వరికి బోనస్ రూ.500 ఇస్తానని చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారా..' అని ఆయన ప్రశ్నించాడు. పంట రుణ మాఫీ రూ, 2 లక్షలు చేస్తానని అమలు చేయలేదన్నారు. ఆసరా పింఛన్ల మొత్తాన్ని డబుల్ చేస్తానని చెప్పి మాట తప్పాడని విమర్శించారు. మూడు పార్టీలు మారి, మూడు సార్లు ఓడిపోయిన ప్రతాప్‌రెడ్డి తను దొంగ ఓట్లతో గెలిచానని చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రజలు ఆదరిస్తేనే ఏ నాయకుడైనా విజయం సాధిస్తారన్నారు. ప్రజలు తిరస్కరించినా కొమ్మూరికి బుద్ధి రాలేదన్నారు. ఈ నెల 13న కారు గుర్తుకు ఓటేసి క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్‌చైర్‌పర్సన్ మద్దికుంట రాధ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనుకయ్య, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, షబ్బీర్, ఆంజనేయులుగౌడ్, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, ఫిరోజ్, కిష్టయ్య, సిద్ధారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

మతాల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీ : యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, మే 10: రాముడి పేరుతో బీజేపీ మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మల్లంపల్లి, దర్దేపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లను తొలగిస్తారని చెప్పారు. పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నాయకులు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, జలగం కుమార్, ఆది నారాయణ, గంగు కృష్ణమూర్తి, కమ్మగాని నాగయ్య, చిట్యాల సోమన్న, పెనుగొండ రమేశ్, గాదెపాక భాస్కర్ పాల్గొన్నారు.

అంగడి సెంటర్‌లో మజ్జిగ పంపిణీ

జఫర్‌గఢ్, మే 10 : మండల కేంద్రంలోని అంగడి సెంటర్‌లో శుక్రవారం స్థానికులు అంజూరి యుగేందర్, కమల దంపతులు మజ్జిగ పంపిణీ చేశారు. అక్షయ తృతీయను పురస్కరించుకుని సంతకు వచ్చిన ప్రజల దాహార్తి తీర్చేందుకు మజ్జిగను అందించారు. యుగేందర్ దంపతులను పలువురు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

REAL ESTATE

★మీ ఇంటి ఖాళీ స్థలాలను, వ్యవసాయ భూములను మాకు డెవలప్‌మెంట్‌కు ఇచ్చి మీరు ఆశించినంత పొందండి. వెంటనే సంప్ర:
Cell: 9394326111, 7981174745
NTW-314601

FARM LANDS 100 ACRES @ YADADRI JANAGAON 2500/- HMDA APPROVED FREE Fencing & Gate DREAM HOMES REALTY 9542415599 9989099500

RECRUITMENT

jobs Apply Now!

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నర్మెట : మచ్చుపహాడ్‌లో ప్రచారం చేస్తున్న పెద్ది రాజిరెడ్డి

దేవరుప్పుల : నీర్మాలలో ప్రచారం చేస్తున్న నాయకులు


పాలకుర్తి : వల్మిడిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడకండ్లలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

కేసీఆర్‌కు అండగా నిలవాలి

- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు

నర్మెట, మే 10 : కేంద్రంలో తెలంగాణ వాణి వినిపించాలంటే ఉద్యమ నేత కేసీఆర్‌కు ప్రజలంతా అండగా నిలువాలని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి అన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలిపించాలని కోరుతూ మండలంలోని మచ్చుపహాడ్‌లో శుక్రవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే తెలంగాణలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను విస్మరించిందన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు రామిని శివరాజ్, మాజీ ఉప సర్పంచ్ కొంపెల్లి రాజు, నాయకులు గుండేటి రాజశేఖర్, నాగపురి రాజు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతోపాటు ఆలింపూర్, ఇటికాలపల్లి, లింగంపల్లి, కొన్నె, చిన్నరామన్‌చర్ల, నారాయణపూర్, కట్కూర్, వీఎస్సార్ నగర్, కొడవటూరు, తమ్మడపల్లి, గంగాపూర్, నాగిరెడ్డిపల్లి, మన్‌సాన్‌పల్లి, దుబ్బగుంటపల్లి, గోపాల్‌నగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటించా ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమ నేత కేసీఆర్ చేసిన కృషిని గుర్తించి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటియ్యాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనకయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, జావీద్, షబ్బీర్, నరేందర్, దాసా రం శ్రీనివాస్, నర్సింహులు, బాలయ్య, కరుణాకర్‌రెడ్డి, కనుకయ్య, భిక్షపతి, బావండ్ల కృష్ణంరాజు, ముశిని రాజుగౌడ్, ముశిని బాబుగౌడ్, శ్రీశైలం, కోనేటి స్వామి, కనకయ్య, కరుణాకర్, శ్రీధర్, మల్లేశం, వినయ్, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.


తరిగొప్పులలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పులలో..

దేవరుప్పుల : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశాయి. దేవరుప్పుల, సీతారాంపురం, నీర్మాల, చినమడూరు, కోలుకొండ, కామారెడ్డిగూడెం, పెదమడూరు, ధర్మాపురం గ్రామాల్లో ప్రజలను కలిసి కారు గుర్తు ఓటేయాలని కోరారు. ఉపాధిహామీ పనుల్లో ఉన్న కూలీలను కలిసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం విమర్శించారు. మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఐదు నెలల పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని వారు కోరారు.

కార్యక్రమంలో నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చెన్నూరి ప్రమీల, నాయకులు దామెర ప్రభుదాస్, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, బీరెడ్డి జార్జిరెడ్డి, వంగ రామరాజు, భూస యాదగిరి, అంకం రాజారాం, నేతుల సత్తయ్య, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, నూకల కృష్ణమూర్తి, సిద్ధిని మహిపాల్, మల్యాల సుధీర్, రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేర అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయనందున ఈ ఎన్నికల్లో ఓడించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ప్రచార కార్యదర్శి వీరమల్ల రాజు, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని వల్మిడి, పాలకుర్తి, బమ్మెర, గూడూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని ఓడించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొలుపుల సుధాకర్, రాజు, వంగ సైదులు, కత్తి సైదులు, నీరటి సోమన్న, మొకాటి ఎల్లయ్య, యాదగిరి, నరేందర్, శ్రీకాంత్, వీరమల్ల జైహింద్, కరుణాకర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : వరంగల్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని ఈఎస్ ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేశారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని యాకయ్య విజ్ఞప్తి చేశారు. మరోవైపు నర్సింగాపురంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు బీఆర్ఎస్ కార్యకర్తలు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీశ్, మాజీ ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : పోచంపల్లికి, తాటికొండకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

లింగాలఘనపురం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

నమ్మక ద్రోహి కడియం శ్రీహరి

- దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

జఫర్‌గఢ్, మే 10 : పదేళ్లు బీఆర్ఎస్‌లో అనేక పదవులు అనుభవించిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరిన నమ్మక ద్రోహి అని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి శుక్రవారం మండలంలోని తిమ్మంపేటలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లో చేరినందున కడియం శ్రీహరి తన పదవికి రాజీనామా చేసి పోటీ చేయాలని సవాల్ విసిరారు. కడియం శ్రీహరి కూతురు కావ్యకు బీఆర్ఎస్ నుంచి వరంగల్ ఎంపీ టికెట్‌ను అధినేత కేసీఆర్ ప్రకటించి గౌరవిస్తే నమ్మించి వెన్నుపోటు పొడిచాడని శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. జఫర్‌గఢ్ మండలంలో జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ తేనె పూసిన కత్తిలా వ్యవహరించారని తెలిపారు. డబుల్ రోడ్డు పనులకు రూ.1.50 కోట్లు, తిమ్మంపేటలోని వీధుల్లో సీసీ రోడ్లకు తన కోటా నుంచి నిదులు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అక్కడ కేసీఆర్‌కు కడియం శ్రీహరి వెన్నుపోటు పొడిచినట్లే, ఇక్కడ జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ తనకు నమ్మక ద్రోహం చేశాడని పోచంపల్లి తెలిపారు. ఇలాంటి వారికి ప్రజలు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుదీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పోచంపల్లి కోరారు. అంతకు ముందు గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు ప్రజలు ఘన స్వాగతం పలికి వీరతిలకం దిద్దారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లిపాటి జయపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ రాజ్‌కుమార్, వరుణ్‌కుమార్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తిమ్మంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య

కేసీఆర్ పాలనలోనే మహిళలకు గుర్తింపు
ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

లింగాలఘనపురం : కేసీఆర్ పాలనలోనే మహిళలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించారని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహిళా సంఘాల మండల విస్తృత స్థాయి సమావేశంలో జనగామలో జరిగింది. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షత వహించగా పోచంపల్లి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా రూ.లక్షా 116 చొప్పున అందించారని గుర్తు చేశారు. చేరవేశాడన్నారు. బీఆర్ఎస్‌లో అనేక పదవులు అనుభవించిన కడియం శ్రీహరి తన కూతురు కావ్యకు టికెట్ కోసం అవకాశవాదంతో కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి సైతం స్వార్థంతో కాంగ్రెస్‌లో చేరారని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి స్వార్థంతో కాంగ్రెస్‌లో చేరారని, దమ్ముంటే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను చిత్తుగా ఓడించి, బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

సమావేశంలో ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కొండబోయిన కిరణ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గువ్వల రవి, ఉడుగుల భాగ్యలక్ష్మి, కరుణాకర్, కేమిడి వెంకటేశ్, కేమిడి యాదగిరి, ఏదునూరి వీరన్న, ఎడ్ల రాజు, గోలి రాజిరెడ్డి, సుధీర్, గట్టగల్ల శ్రీహరి, గాదెపాక విష్ణు, సోమిరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి
జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చిల్పూరు, మే 10 : బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరిగాయని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. పార్టీ మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి ఆధ్వర్యంలో మండలంలోని చిన్నపెండ్యాలలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పల్లా మాట్లాడారు. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ విజయం కోసం పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, నాయకులు తాళ్లపల్లి జగన్నాథం, మాలోత్ రమేశ్‌నాయక్, బత్తుల రాజన్‌బాబు, రంగు హరీశ్, చిల్పూరు మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, గుంపుల రవీందర్‌రెడ్డి, రంగు రవి, గ్రామ అధ్యక్షుడు గుంటి భీములు, గాలి ప్రవీణ్, ఆరూరి స్వామి, యాకూబ్‌పాషా, రాజు, మాచర్ల ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

సామాజిక సేవే 'వాస్విక్' ధ్యేయం

బచ్చన్నపేట, మే 10 : సామాజిక సేవా కార్యక్రమాలే వాస్విక్ ఫౌండేషన్ ధ్యేయమని మండలంలోని కట్కూరుకు చెందిన ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఎన్నికల కమిషన్ రాష్ట్ర ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌ను హైదరాబాద్‌లో కలిశారు. కొంత కాలంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం నరేశ్‌కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కున్న ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఓటు వేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో పని చేసే నాయకుడిని ఎన్నుకునే హక్కు ప్రజలకే ఉందన్నారు. ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేశ్, సభ్యులు నార్లపురం భాస్కర్, హేమంత్‌కుమార్, ప్రశాంత్‌రెడ్డి, సాయికిరణ్‌రెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త బసవేశ్వరుడు

జయంతి వేడుకల్లో సాహితీవేత్త బండారు ఉమామహేశ్వర్‌రావు

పాలకుర్తి, మే 10: ఆదర్శ సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన సంఘ సంస్కర్త బసవేశ్వరుడని శైవ మహాపీఠం వరంగల్‌శాఖ అధ్యక్షుడు, సాహితీవేత్త డాక్టర్ బండారు ఉమామహేశ్వర్‌రావు అన్నారు. బసవేశ్వరుడి 891వ జయంతిని శుక్రవారం మండల కేంద్రంలోని సోమనాథ స్మృతివనంలో ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుడి విగ్రహానికి అతిథులు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన ఉమామహేశ్వర్‌రావు మాట్లాడారు. నాటి సమాజంలో మూఢాచారాలను ధిక్కరించిన హేతువాదు బసవేశ్వరుడన్నారు. కార్యక్రమంలో శైవ మహాపీఠం వరంగల్ శాఖ కార్యదర్శి ముదిగొండ విశ్వనాథం, కోశాధికారి కస్తల రామలింగేశ్వరరావు, శివపురం వీరభద్రయ్య, పులిపాక రాజువీరు, సోమనాథ కళాపీఠం కార్యదర్శి ఇమ్మడి దామోదర్, కోశాధికారి రాపాక విజయ్, నీలిమ, సభ్యులు బజ్జూరి వేణుగోపాల్, గూడూరు లెనిన్, దేవగిరి అనిల్‌కుమార్, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డీవీఆర్ శర్మ, సోమేశ్వరాలయ సూపరింటెండెంట్ కే వెంకటయ్య, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తదితరులు పాల్గొన్నారు.

సోమనాథుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉమామహేశ్వర్‌రావు

ఓటు హక్కును వినియోగించుకోవాలి : డీసీపీ

పాలకుర్తి రూరల్/చిల్పూరు/దేవరుప్పుల, మే 10: ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని జనగామ డీసీపీ కె సీతారాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు దర్దేపల్లి, పోలీసు కవాతు నిర్వహించారు. చిల్పూరు మండలం మల్కాపూర్‌లోని సమస్యాత్మక పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి హెడ్ కానిస్టేబుల్‌తో సహా సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఉంటారన్నారు. వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సైలు సాయి ప్రసన్నకుమార్, శ్రావణ్‌కుమార్, చెన్నకేశవులు, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ యాదవ్, చిల్పూరు ఎస్సై రాజేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, హెడ్‌కానిస్టేబుల్ యాదగిరి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా దేవరుప్పుల మండలంలోని పోలింగ్ కేంద్రాలను పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి ఎస్సై చెన్నకేశవులుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ సమస్యాత్మక, అతిసమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అదనపు బలగాలు అక్కడికి పంపుతామన్నారు.

'నేటి పాలకుర్తి రోడ్‌షోకు ఐదు వేల మంది తరలింపు'

దేవరుప్పుల, మే 10: పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు బీఆర్ఎస్ నేతృత్వంలో నిర్వహించే రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌కు మండలం నుంచి ఐదు వేల మందిని తరలిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రోడ్‌షోకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, కొల్లూరు సోమయ్య, చింత రవి పాల్గొన్నారు.

ప్రతిభ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మే 10 : పదో తరగతి ఫలితాల్లో 9.0 నుంచి 10 జీపీఏ సాధించిన రజక కుల విద్యార్థులు ప్రతిభ అవార్డులకు ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవా